1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి 27, 2024 | www.navatelangana.com

ఫోన్ టాపింగ్ బ్రహ్మాస్త్రం వాడిన మాజీ మంత్రి

- డీజీపీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గత శాసనసభ ఎన్నికల ముందు నియోజకవర్గంలోని పార్టీ రాజకీయ పార్టీ నాయకులు జర్నలిస్టులు పట్టణ ప్రముఖులపై ఫోన్ టాపింగ్ అనే బ్రహ్మాస్త్రాన్ని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వాడి ఇబ్బందులు పెట్టారని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో మాజీ మంత్రి పై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక తాను చేస్తున్న తప్పులను అక్రమాలను భూ దందాలను ప్రశ్నిస్తున్న వారిపై ఫోన్ టాపింగ్ చేస్తూ పట్టణంలోని అనేక మందిని ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. కొంతమంది పోలీసు ఉన్నతాధికాలని అడ్డుపెట్టుకొని ఈ లాంటి అరాచకాలకు పాల్పడ్డాడని వారు తెలిపారు. చట్టంపై ఎంతో గౌరవంతో సాక్షాధారాలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర బీజేపీకి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ సీనియర్ నాయకులు ఎస్ పి. వెంకటేష్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్ఎస్ యూఐ పట్టణ కమిటీ నియామకం

- పట్టణ అధ్యక్షుడిగా నరేష్ యాదవ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యూఐ) పట్టణ నూతన కమిటీని నియామకం చేశారు. ఈ మేరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ నూతన కమిటీని నియామకం చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్ఎస్ యూఐ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా నరేష్ యాదవ్, ఉపాధ్య క్షుడిగా మహ్మద్ అర్ఫాత్, ప్రధాన కార్యదర్శులుగా నవీన్ యాదవ్, మహ్మద్ అఖిల్, కార్యదర్శులుగా యాదగిరి, జాహెదుల్లా, ప్రవీణను నియమించారు. పట్టణ నూతన కమిటీని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి రమేశ్ అభిన ందించారు. పట్టణంలో ఎన్ఎస్ యూఐను మరింత బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను విద్యార్థులు, యువత వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కోరారు.

రూ.మూడు లక్షల నగదు పట్టివేత



నవతెలంగాణ- బాలానగర్

ఎన్నికల కోసం భారీగా డబ్బు పంపిణీ చేయడానికి వివిధ పార్టీ కార్యకర్తలు ఇతరులతో డబ్బుని ఆయా కేంద్రాలకు చేరవేస్తున్న సందర్భంగా బాలానగర్ మండల కేంద్రం సమీపంలో పోలీసుల ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాలు మంగళవారం రూ. 3 లక్షలను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు.మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా నగదు పట్టుబడిందని ఎస్సై తిరుపాజి తెలిపారు. మాల రామ్మూర్తి , కరిగాని పల్లి గ్రామము, అనంతపూర్ జిల్లా వాసి దగ్గర 100000/- రూపాయలు. కురువ కిష్టప్ప కుందుర్పి గ్రామము అనంతపూర్ జిల్లా వాసి దగ్గర 64000/- రూపాయలు. ఎండి సలీం , బావాజీ పల్లి గ్రామము తిమ్మాజిపేట మండలం నాగర్ కర్నూల్ జిల్లా వాసి దగ్గర 54000/- రూపాయల నగదు లభించినట్టు ఎస్సై తిరుపాజి తెలిపారు. ఈ నగదును జిల్లా కలెక్టర్ ఆఫీసులోని గ్రివియన్స్ కమిటీకి అప్పగిస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ వెంకటరెడ్డి, అక్బర్, గణేష్ ,గోపాల్ ,గౌస్ బాషా, హెూంగార్డ్ బాలరాజు పాల్గొన్నారు.

కోనేరులో మునిగి మహిళా మృతి

నవతెలంగాణ -హన్వాడ



మండల పరిధిలోని రాకమకొండ జాతర కోనేరులో మునిగి మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నది. స్థానిక ఎస్సై కే వెంకటేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఉప్పనగంటి బాలమణి (45). కుటుంబ సభ్యులతో కలిసి రాకమ కొండ జాతర వెళ్లారు. కోనేరులో స్నానాలు చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కోనేరులో మునిగి పోయింది. కుటుంబ సభ్యులు బయటకు తీసేలోపు ఆమె మృతి చెందిందన్నారు. భర్త కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

మొక్కుబడిగా సాగిన సామాజిక తనిఖీ



బాలానగర్: ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కూలీలను ఆదుకోవడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మహబూబ్నగర్ మండలం ధర్మపురి గ్రామంలో ప్రారంభించారు. మంగళవారం బాలానగర్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అధికారులు నిర్వహించారు. ఇప్పటివరకు ప్రతి గ్రామంలో కూడా కూలీలకు పని కల్పించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద భూమి లెవెల్ చేయడం, గుంతలుతీయం వారికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వ యోజన ఉన్నప్పటికీ అధికారులు మాత్రం మొక్కుబడిగా పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలీలను ఉదయం ఏడు గంటలకు వెళ్లి 11 గంటలకే పనులు నిర్వహిస్తున్నారు. హరితహారం పెట్టిన చెట్ల గుంతల్లోనే మొక్కలు నాటడం చేసిన పని పైనే మళ్లీ రికార్డు చేయడం లాంటివి గతంలో ఎన్నో జరిగాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు కొంతమంది తప్పుడు రిపోర్టులు చేసి డబ్బులు తండుకున్న సంగతి తెలిసిందే వారిని ప్రభుత్వం కొన్నాళ్ల తొలగించింది మళ్ళీ తీసుకున్నారు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు కుమ్మక్కై ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని సమాచారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల కోసమేనని ఉన్నప్పటికీ అది కేవలం కొంతమందికే పని కల్పిస్తున్నారు అధికారులు. మహబూబ్‌నగర్ డీఆర్డీఏ ముసాయి దాన, ఏపీవో శ్రీపాదరావు, ఏవో శ్రితి మలత, ఎంపీడీవో శరత్, చంద్రబాబు విజయ కుమారి ఏపీఓ రాజశేఖర్ రెడ్డి ,గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

బెల్టు షాపుల్లో మద్యం బాటిల్లు పట్టివేత



బాలానగర్ : మద్యం పూర్తిగా బంధు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు బాలానగర్ పోలీసులు వివిధ గ్రామాల బెల్ట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు.మండల పరిధిలోని గంగాధర్ పల్లి గ్రామంలో విజయకుమార్ షాపులో మద్యం బాటిళ్ల లభ్యమైనట్లు బాలానగర్ ఎస్ఐ త్రిపాఠి తెలిపారు. ఇదేవిధంగా మండల పరిధిలోని పెద్దరేవెల్లి గ్రామంలో కూడా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు పోలీసుల కండ్లు కప్పి దొంగచాటున షాద్‌నగర్. జడ్చర్ల వైన్ షాపుల నుండి తీసుకొచ్చి కిరాణా షాపుల్లో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం.గతంలో రద్ద యిన మద్యం బెల్ట్ షాపులు నేడు యధావిధిగా కొనసాగుతున్నాయి. దీనిపైన తగున చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాల్సిందిగా ప్రజలు కోరారు.

ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో బీజేపీ పెద్ద స్కాం

- టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో పెద్ద స్కాం బీజేపీ చేసిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొలేకే పార్టీకి సంబంధించిన బ్యాంకు ఖాతాలను కుట్రపూరితంగా ఫ్రీజ్ చేశారని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతో పార్టీకి సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా దెబ్బతీయాలనే లక్ష్యంతోనే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడిందన్నారు. ఎన్నికుట్రలు చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరని అన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో బీజేపీ ప్రభుత్వం పెద్దస్కాం చేసిందని ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఎలక్ట్రోల్ బాండ్లను తీసుకునేలా పెద్ద కంపెనీలపై ఒత్తిడి చేసిందన్నారు. దేశంలోని 38 పెద్ద కంపెనీలకు 179 కాంట్రాక్టులు ఇవ్వడంలో ఆంతర్యమేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పార్టీల ఎలక్ట్రోల్ బాండ్లను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే ఐదు నెలల సమయం కావాలని ఎస్‌బీఐ అంటుందన్నారు. బీజేపీని కాపాడడం కోసం ఇంత వ్యవధి కోరుతున్నారని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

గెలుపు ఎవరిదో ..?

- ఎమ్మెల్సీ ఎన్నికలు 'రసవత్తరం '
- రేపే ఎమ్మెల్సీ ఎన్నికలు
- నవీన్,జీవన్ ల మధ్య పోటాపోటీ
- ఆత్మప్రబోదానుసారం ఓటేయాలంటున్న బీఆర్ఎస్
- ఆశీర్వదిస్తే... అభివృద్ధి చేస్తామంటున్న కాంగ్రెస్



జీవన్‌రెడ్డి (కాంగ్రెస్)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి అధికార కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని చెబుతుంటే... కాంగ్రెస్ నాయకులు పాలమూరు ప్రజల భవిష్యతు బాగుండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరు తున్నారు. మూడో వ్యక్తి స్వతంత్ర్య అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో ఉన్నారు స్వతంత్య అభ్యర్థిగా ఏమాత్రం ప్రభావం చూపే అవకాశాలు లేవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంఖ్యాపరంగా బీఆర్ఎస్‌కు అధిక ఓట్లు ఉన్నాయి. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను వత్తిడి చేసి క్రాస్ ఓటేయించుకోవాలన్న తపనతో ఉన్నారు. బీఆర్ఎస్ వారు మాత్రం ప్రజాప్రతినిధులను తమ ఆత్మబోదాను సారం ఓటేయాలని కోరుతున్నారు. నూతనంగా మొదటి సారి రాజకీయాలకు తెచ్చి రాజకీయ బిక్ష పెట్టిన బీఆర్ఎస్‌కే ఓటేస్తామని కొందరు చెప్పడం విశేషం. బిల్లులు రావని ఎవరైనా బెదిరిస్తే... లొంగవద్దని 10 ఏండ్ల అధికారంలో ఉన్న మనకు బిల్లులు ఎలా తెచ్చుకోవాలో తెలుసని చెబు తున్నారు మరి కొం దరు. కాంగ్రెస్ వారికి మాత్రం అధి కార హుకుం మీదనే ఆధారపడి ఉన్నారు. అసలు సంఖ్యాబలం లేకుండా పోటీ చేయడమే అనైతికమని కొందరు భావిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 169 ఎంపీటీసీలు, 14 జడ్పీటీసీలు, 86 మంది కౌన్సిలర్లు ఉన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 212 మంది ఎంపీ టీసీలు, 20జడ్పీటీసీల, 86 మంది కౌన్సిలర్లు ఉన్నారు. గద్వాల జిల్లాలో 141 మంది ఎంపీటీసీలు,12 మంది జడ్పీటీసీలు, 77 మంది కౌన్సిలర్‌లు ఉన్నారు. వనపర్తి జిల్లాలో 114 మంది ఎంపీటీసీలు, 14 మంది జడ్పీ టీసీలు, 69 మంది కౌన్సి లర్లు,నారాయణపేట జిల్లాలో 140 మంది ఎంపీటీసీలు, 11 మంది జడ్పీటీసీల, 56 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తం 776 మంది ఎంపీ టీసీలు, 71 మంది జడ్పీటీసీలు, 374 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరికి తోడగా 14 మంది ఎమ్మెల్యేలు, కోఆప్షన్ సభ్యులు సైతం ఓటేయాల్సి ఉంది. సంఖ్యాబలంగా చూస్తే... బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారే గెలిచే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ కేవలం అధికార బలంతోనే క్రాస్ ఓటింగ్ జరుగు తుందనే ధీమాతో ఉన్నారు.

> నూతనంగా మొదటి సారి రాజకీయాలకు తెచ్చి రాజకీయ బిక్ష పెట్టిన బీఆర్ఎస్‌కే ఓటేస్తామని కొందరు చెప్పడం విశేషం.
> నూతనంగా మొదటి సారి రాజకీయాలకు తెచ్చి రాజకీయ బిక్ష పెట్టిన బీఆర్ఎస్‌కే ఓటేస్తామని కొందరు చెప్పడం విశేషం.
> సంఖ్యాపరంగా బీఆర్ఎస్‌కు అధిక ఓట్లు ఉన్నాయి. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నారు.

ప్రతీ ఓటర్ ఓటింగ్‌లో పాల్గొనాలి

- అదనపు కలెక్టర్ ..శివేంద్ర ప్రతాప్
- స్వీప్ ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణంలో స్వీప్ ఆధ్వర్యంలో (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్ శ్రీశివేంద్ర ప్రతాప్, ఆర్డీఓ ఈ.నవీన్ లు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలో డీఎస్ ఏ స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్ స్టాండ్,తెలంగాణ చౌరస్తా మీదుగా ప్రధాన వీధుల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ముగిసింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజ ాస్వామ్యంలో "ఓటు" చాలా విలువైనదని, ప్రతీ ఓటరు ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ర్యాలీ లో భాగంగా అందరికీ వినిపించేలా పలు నినాదా లిచ్చారు. ఓటు హక్కు...ప్రజల హక్కు, నిర్భ యంగా ఓటేద్దాం...ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం, ఓటేసే బాధ్యత....మనందరి బాధ్యత, ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం, Vote for Democracy వంటి నినాదాలతో హెూరెత్తి ంచారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, పర్యవేక్షక బృందం పాల్గొన్నారు. జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలోకార్యక్రమం నిర్వహించ ్బడిందన్నారు .తెలంగాణా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా "స్వీప్" ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించ ్బడుతున్నా యన్నారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి వివరాలు తెలియజేస్తూ.. ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని , 18 సం. దాటిన ప్రతీ వారందరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాస్, జిల్లా ప్రజా సంబంధాల అధికారి(డీపీఆర్వో), ఇంటర్ విద్యాశాఖ, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఎన్నికల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ ఆర్.ఐ నర్సింగ్, డీ.టీ దేవేందర్ , సూపర్ వైజర్ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు ఉద్యోగులు, కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయాలు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత పది సంవత్సరాలుగా స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులను అవమానించి ఎమ్మెల్సీ ఎన్నిక ్లలో క్యాంపు రాజకీయాలు చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యువరాజు కేటీఆర్ గోవాలో ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులను తరలి ంచి క్యాంపు రాజకీయాలతో అల్ప సంతోష పడు తున్నారని వారు అన్నారు. ఏ మొహం పెట్టుకొని వారిని గోవాకు తీసుకెళ్లారని వారు ప్రశ్నించారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో అటెండర్ సీటు ఉన్న ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఎంపీటీసీకి కనీసం సీటు కూడా ఇవ్వలేని ప్రభుత్వం మీది అని వారు గుర్తు చేశారు. మున్సిపాలిటీలలో గ్రామాలలో చేసిన పనులకు డబ్బులు చెల్లించ కుండా వారు అప్పుల పాలై రోడ్డులో మన పడ్డప్పుడు వెటకారంగా మాట్లాడలేదని వారు అడిగారు.మా పార్టీ నిలబెట్టిన అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి ఎంతో స్వామిడని అందర్నీ కలుపుకుపోయే గుణం ఉన్నవాడని ఎలాంటి మరకలు లేని వాడని భారీ మెజారిటీతో తప్పక గెలుస్తున్నాడని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీటీసీలు సర్పంచులు జడ్పీటీసీలు ఒక్కసారి ఆలోచించి మీ ఓటును ఉపయోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవం ఉంటుం దని తెలిపారు. ఈ విలేకరుల సమావ ేశంలో జిల్లా కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ రూరల్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలు

- అయోమయంలో రైతన్నలు.
- అడుగంటిన భూగర్భ జలాలు
- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో 37 గ్రామ పంచా యతీలున్నాయి. గత ఈ సంవత్సరం తుంకూర్ వర్షానికి సేద్యం చేసిన రైతులు అరకురావాసతుల మధ్య ధాన్యం పండించి విక్రయించారు. సంవత్సరం ఆశించినంత వర్షాలు కురియకపోవడంతో మహ బూబ్‌నగర్ జిల్లాలో అన్ని మండలాలలో కరువు ప్రాంతం నెలకొన్నది. గతంలో మాదిరిగానే రైతులు రబీ సీజన్లో తక్కువ సాగు చేశారు.వరి,మొక్కజొన్న ,జొన్న పలు కూరగాయల పంటలు సాగు చేశారు. జనవరి ఫిబ్రవరి నెలలో బోరు బావులు ఆపకుండా నీరు పోశాయన్నారు. మార్చి మొదటి వారం నుంచి భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో నీటిమట్టం తగ్గటంతో బోర్లు ఆగిపోయిన తో రైతులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. కొంతమంది రైతులు చేతికి వచ్చిన పంట చేజారి పోతుందని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఒక్కొక్క ట్యాంకర్ కు 800 రూపాయలు దళారులు తీసుకుం టున్నారు. ఈ మేరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం ఎన్నడు ఎండని విధముగా పంటలు ఎండిపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. రైతులు సాగు చేసిన పంటలను వ్యవ సాయ శాఖ అధికారులు పరిశీలించి ఎంతవరకు నష్టం జరిగిందో అంచనా వేసి ప్రభుత్వానికి అందజేసి ఎకరాకు నష్టపరిహారం చెల్లిస్తూ కరువు మండలంగా ప్రకటించాలని రైతన్నలు కోరారు.



ఫుడ్ పాయిజన్‌తో భారతి రామ్ రెడ్డి మృతి.

నవతెలంగాణ- జడ్చర్ల

విజయ నర్సింగ్ హెూమ్, ఇనిస్ట్యూట్స్ ప్రతినిధి భారతి రామ్ రెడ్డి మృతి.

విజయ నర్సింగ్ హెూమ్, ఇనిస్ట్యూట్స్ ప్రతినిధి భారతి రామ్ రెడ్డి ఫుడ్ పాయిజన్ తో మరణించినట్లు సమాచారం. అయోధ్య యాత్రలో భాగంగా ఈ సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకున్నట్టు తెలిసింది. మృతదేహాన్ని ఈరోజు సాయంత్రం 5గంటల వరకు జడ్చర్లకు తీసుకు వస్తున్నట్లు సమాచారం. వృత్తి రీత్యా పోలీస్ శాఖలో ఫోరెన్సిక్ విభాగంలో పనిచేసినప్పటికి, జడ్చర్లలో ఆమె స్థాపించిన నర్సింగ్ ఇన్స్టిట్యూట్లో చదువుకున్న ఎంతోమంది మంచి ఉద్యోగాల్లో ప్రస్తుతం కొనసాగుతూ ఉండడం గమనార్హం.

తహసీల్దార్ ముందు బైండోవర్

నవతెలంగాణ హన్వాడ



మండల పరిధిలోని షేక్ పల్లి గ్రామంలో రోడ్డు విషయంలో రెండు వర్గాలు ఘర్షణ పడ్డాయి. దీనిపై హన్వాడ పోలీసులు ఇరువర్గాల దరఖాస్తులు తీసుకుని కేసు నమోదు చేశారు. ఐదుగురిని మంగళవారం తహ సీల్దార్ క్రిస్టియన్ ముందు బైండో వర్ వేశారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేయండి



నవతెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం శాసనమండలి ఉపఎన్నిక పోలింగ్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 న జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఊప ఎన్నిక .పోలింగ్ కేంద్రం వద్ద 100 మీ ల పరిధి మార్క్ చేసి బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.,పోలింగ్ కేంద్రం లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శి వేంద్ర ప్రతాప్,జడ్పీటీసీఈ. ఓ రాఘవేంద్ర రావు,అర్.డి. ఓ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు సిబ్బంది నియామకం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



లోక్ సభ ఎన్నికల సందర్భంగా మొదటి ర్యాండ మైజేషన్ నిర్వహించి పీఓ,ఏపీఓ, ఓపిఓలను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నియమించారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి రవి నాయక్ ఆధ్వర్యం లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎన్.ఐసి.కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాకు పోలింగ్ సిబ్బంది నియామకం పై అయినా మాట్లాడారు. కొరకు మొదటి ర్యాండ మైజేషన్ నిర్వహించి అవసరమైన సంఖ్యలో రిజర్వు తో పి.ఓ.,ఏ.పిఓ,ఇద్దరు ఓ.పి. ఓ ల తో పోలింగ్ సిబ్బంది నియమించి ఉత్తర్వులు జారీ చేశారు.మూడు రోజుల్లో ఉత్తర్వులు సంబంధిత పోలింగ్ సిబ్బందికి అంద జేయాలని ఆయన ఆదేశించారు ఎన్నికల విధులు కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు స్వీకరించడానికి నిరాకరించిన ,ఎన్నికల విధుల్లో భాగంగా శిక్షణా కు హాజరు కాక పోయినా ఎన్నికల నిబంధనల ననుసరించి చర్యలు తీసుకో నున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవ తెలంగాణ - ఆత్మకూరు

అమర చింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో సోమవారం చని పోయిన వడ్డే తిరుపతయ్య కుటుంబాన్ని మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించి, తిరుపతయ్య భౌతిక కాయానికి పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.కార్యక్ర మంలో అమరచింత మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,ఆత్మకూరు మండలాధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా,అమర చింత మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగంపేట గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తిరుమల మహేష్



వనపర్తి : తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్, ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ్ సోమ వారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం వైస్ ప్రెసిడెంట్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సీఎంను కలిశారు. తిరుమల మహేశ్ చేస్తున్న సామాజిక సేవలను సీఎంకు చిన్నారెడ్డి వివరించారు.దీంతో సీఎం కాంగ్రెస్ పార్టీలోకి తిరుమల మహేశ్ ను ఆహ్వానించారు. వనపర్తి తో పరిచయాలు ఉన్న సీఎం తిరుమల మహేష్‌ను ఆప్యాయంగా పలుకరించారు. త్వరలో వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాస్ మున్షి సమక్షంలో తిరుమల మహేశ్ తన అనుచరులతో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా తిరుమల మహేశ్ కు మంచి పేరుంది.

ఉపాధి కూలీ రేట్లు పెంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధి హామీ కూలీల రేట్లు పెంచాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల పది దినాలు కల్పించాలని, పనిచేసే ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో నాగేష్ మృతి



నవతెలంగాణ - చిన్నంబావి

మండల లోని దగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుజ్జుల బాలకృష్ణ తండ్రి గుజ్జుల నాగేష్ అనారోగ్యంతో మరణించ్చినారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతుని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రిజూపల్లి కృష్ణారావు అనుచరులు పెబ్బేటి. రామచంద్రారెడ్డి, ఈటిక్యాల. కృష్ణప్రసాద్ యాదవ్, కళ్యాణ్ రావు శ్రీలత రెడ్డి పసుపుల .రంజిత్ కుమార్, బొల్లు చంద్రశేఖర్ యాదవ్,పెబ్బేటి తేజా రెడ్డి, అగ్గన్నగారి ప్రతాప్ రెడ్డి, వడ్డెమాన్ బిచ్చన్న, బక్కి శ్రీనివాసులు, చింతల శ్రీనివాసులు, ఓమేష్ నాయుడు శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించారు

కాంగ్రెస్ కుతంత్రాలను తిప్పి కొట్టాం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎం.ఎల్.సి ఎన్నికలో ప్రలోభాలు చూపి బి.ఆర్. యస్ పార్టీ ప్రజాప్రతినిధులను లొంగదీసుకోవలన్న కాంగ్రెస్ పార్టీ కుతం త్రాలను విజయ వంతంగా తిప్పి కొట్టామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వారం రోజులుగా క్యాంపు లో ఉంటూ నాయకులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో అను సరించాల్సిన వ్యూ హాలను ప్రజాప్రతినిధులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలము లో నాయకునికి అండగా ఉన్న జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లకు తాను అండగా ఉంటానన్నారు. రాజకీయాలలో నైతిక విలువలు కాపాడి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎం.ఎల్.సి ఎన్నికలో అభ్యర్థి నవీన్ రెడ్డికి అండగా నిలిచిన ప్రజాప్రతినిధులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నిరంజన్ రెడ్డి అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి,, వేంకటేశ్వర రెడ్డి, అభిలాష్ రావు,శ్రీధర్, తిరుమల్ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఎమ్మెల్యేకి ఘన సన్మానం



నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని పెబ్బేరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. మంగళవారం వనపర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలం ఆర్యవైశ్య సంఘం టౌన్ అధ్యక్షులు ఎటుకూరి బుచ్చయ్య మండల అధ్యక్షులు బి రమేష్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది. ఆర్యవైశ్య సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఆర్యవైశ్య సంఘం టౌన్ అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య మండల అధ్యక్షులు బి రమేష్ తో పాటు సంఘం నాయకులు చరణ్ శంకర్ బాల్ శెట్టి శ్రీనివాసులు కృష్ణయ్య జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి



నవ తెలంగాణ- వనపర్తి

పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ఓటర్లు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ తోపాటు పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వివరిస్తూ హెూమ్ ఓటింగ్ ఎవరికి ఇవ్వాలి, పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హోమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈ ప్రక్రియలో పాల్గొనే డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. వయస్సు పైబడి అరోగ్యం సహకరించక, దివ్యంగులు పోలింగ్ స్టేషన్ వరకు నడవలేక, లేదా ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ స్టేషన్ వెళ్లి ఓటు వేయలేని పరిస్థితిలో ఒక్క ఓటరు మిగిలిపోవద్దని సూచించారు. దీనికొరకు పకడ్బందీగా ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 లేదా 12 డి అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సురేష్, తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.త



ఉప ఎన్నికల సైలెన్స్ పీరియడ్ అమలు



మార్చి 28వ తేదీన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికల పోలింగ్ నేపథ్యం లో జిల్లాలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి పోలింగ్ జరిగే గురువారం సాయంత్రం 4 గంటల వరకు ఇది అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన పలు ముఖ్యమైన నిబంధనలు జారీ చేశారు. ఆయా నిబంధనలు ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 (%క్ష్మ% చట్టం)లోని సెక్షన్‌లు 126, 126%ూ% మరియు 135%జ% ప్రకారం అన్నిరకాల ఎన్నికల ప్రచార సంబంధిత కార్యకలాపాలు నిషేధించబడతాయని తెలిపారు. బహిరంగ సభలు నిర్వహించడం, ప్రసంగాలు చేయడం, హెూటళ్ళు, హాల్లో కలవడం, సంగీత కచేరీలు ఏర్పాటు చేయడం వంటి ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే లేదా ప్రభావితం చేసే ఉద్దేశ్యంతో కూడిన కార్యకలాపాలపై ఈ సైలెన్స్ పీరియడ్ లో నిషేధం ఉంటుందని తెలిపారు. హెూటళ్లు, దుకాణాలు, రెస్టారెంట్లు మొదలైన ప్రదేశాలలో, పబ్లిక్ లేదా ప్రైవేట్ అయినా, పోలింగ్ ప్రాంతంలో మద్యం అమ్మకం లేదా పంపిణీ చేయడం నిషేధించబడింది అని తెలిపారు. ఈ సమయంలో, ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి బహిరంగ సభ లేదా ఊరేగింపులో ఎవరినీ సమావేశపరచడానికి లేదా పాల్గొనడానికి లేదా ప్రసంగించడానికి అనుమతి ఉండదని చెప్పారు. అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీలు మీడియా సమావేశాలు లేదా ఇంటర్వ్యూల ద్వారా ఎన్నికల సంబంధిత విషయాలపై మీడియాను మాట్లాడటానికి అనుమతి లేదని తెలిపారు. ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్ లేదా మరేదైనా పోల్ సర్వే ఫలితాలతో సహా ఎటువంటి ఎన్నికల విషయాలను నిశ్శబ్ద సమయంలో ఏ ఎలక్ట్రానిక్ మీడియా/ ఇతర మధ్యమాల్లో ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి వీలు లేదని తెలియజేశారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశం





నవతెలంగాణ - వనపర్తి

రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తాగు నీటి కోసం వేసవి ప్రణాళిక పై మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ధాన్యం అమ్ముకోవడం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. వేసవిలో తాగు నీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 10వ తేదీ లోపు రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని మౌళిక సదుపాయాలతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్లు, రైతులకు చలువ నీడ ఏర్పాట్లు, తాగు నీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ల జాబితా సమర్పించాలని, ఏ లారీ ఏ మిల్లుకు కేటాయిస్తున్నమో ముందే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండాలని సూచించారు. ఎఫ్.సి.ఐ, పౌర సరఫరాల శాఖకు ఇవ్వాల్సిన సి.యం.ఆర్ ధాన్యం వేగవంతంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగు నీటి సరఫరా పై వివరిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగు నీటి సమస్యలు ఏమున్నాయో ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. టెల్ ఎండ్ వరకు సమానంగా నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన బోర్ వెల్, మోటార్ పంప్ లు మరమ్మతులు చేయించి ఏదైనా సమస్య వల్ల మిషన్ భగీరథ ద్వారా నీరు రాకున్నా ప్రత్యామ్నాయ మార్గంలో మంచినీటి సరఫరా అయ్యే విధంగా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, మార్కెట్ అధికారి శ్వరణ్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల పక్రియకు నిర్వహణ పూర్తి



నవ తెలంగాణ - వనపర్తి

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పీఓ, ఏపీఓ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయ వంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్. ఐ .సి. హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ సిబ్బంది పి. ఒలు, ఎ .పి.ఒలు,ఓపిఒ ల, మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 556 పోలింగ్ కేంద్రాలు(ఆగ్జిలరీ పోలింగ్ స్టేషన్లతో కలిపి) ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ఇద్దరు ఓపిఓలను కేటాయించా మన్నారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల ప్రకారం 45 శాతం అదనపు సిబ్బందితో కలుపుకొని 745 మంది ప్రిసైడింగ్ అధికారులు, 786 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1702 మంది ఒ.పి. ఒ లను ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బంది కేటాయింపు జరిగినట్లు తెలిపారు. వీరితో పాటు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు 148 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏప్రిల్ 1 నుండి 4 వరకు శిక్షణ కార్యక్రమం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రం పరిధిలో శనివారం విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర సాయంత్రం రోడ్డుపై ఎదురు ఎదురుగా వస్తున్న టు వీలర్ మోటార్ బైకులు ఢీకొనడంతో ఇరువురికి తలలకు తీవ్ర గాయాలయ్యాయి సంఘటన స్థలం వద్ద ఉన్న వాహనదారులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి అచ్చంపేటకు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కంసానిపల్లి తండా కు చెందిన కాట్రావత్ స్వామి అచ్చంపేట నుంచి ఉప్పునుంతల వైపు వస్తూ, నడింపల్లికి చెందిన ఓర్సు శ్రీశైలం ఉప్పునుంతల నుండి అచ్చంపేటకు వెళ్తూ ప్రమాదవశాత్తు రెండు బైకులు ఢీకొని గాయాల పాలయ్యారు అని గ్రామస్తులు తెలిపారు. ఈ పై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల సీజ్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని రాళ్లచెరువు తండా నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. తెల్లవారు జామున పెట్రోలింగ్ చేస్తున్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్లకు అక్రమంగా ఇసుక తరలి స్తున్న టిప్పర్, మరో రెండు ట్రాక్టర్లు గుర్తించారని ప్రభుత్వ అనుమతి ఏమైనా ఉందా అని డ్రైవర్లను ప్రశ్నిస్తే ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాలను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జెడ్పీ చైర్మన్ ను కలిసిన నాయకులు

నవతెలంగాణ మదనాపురం

మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిని చిన్న చింతకుంట మండలంలోని వారి స్వగృహంలో మాజీ ఎంపిపి అక్కల మహదేవన్ గౌడ్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు.స్వర్ణ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా హర్షం వ్యక్తపరుస్తు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు వడ్డే కృష్ణ,సాయిబాబా,తిరుపతి రెడ్డి,శ్రీదర్ రెడ్డి, విమల్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | మార్చి 27, 2024 | www.navatelangana.com



ఫర్టీ లైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

- దుకాణాల ముందు స్టాక్ వివరాలు, ధర పట్టీలు తప్పనిసరి

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్, మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపుల యజమానులు ట్రేడ్ లైసెన్సులతో పాటు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ధరల వివరాలపై ఆరా తీశారు. ఈ తనిఖీలలో భాగంగా పలు ఫర్టిలైజర్ దుకాణాల ముందు స్టాక్ వివరాలు, ధర పట్టిలు ప్రదర్శించక పోవడాన్ని గమనించిన ఆయన సదరు దుకాణాదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ లైసెన్సులు ఉన్న షాపులలో మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఆన్‌లైన్‌లో మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. జిల్లా అధికారుల సూచనల మేరకు ఆయా దుకాణాలలో తనిఖీలు చేపట్టామని, దుకాణాదారులు ఇకపై స్టాక్ వివరాలు, ధరలను షాపు ముందు ప్రదర్శించాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు చెల్లించాలి



వంగూరు : మండలంలోని దిండి చింతపల్లిలో ఉపాధి కూలీలు కుంట కట్టలో లెవలింగ్ చేస్తుండగా పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు చింత ఆంజనేయులు, బి.బాలస్వామి సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ ఐదు వారాలుగా పనిచేసిన ఒక్క పైసా కూడా నేటికీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనులకు కనీసం 15రోజులకు ఒకసారైనా బిల్లులు చెల్లిస్తే ఆ కుటుంబానికి కొంత ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం చేసిన పనులకు నేటికీ కూడా డబ్బులు అందలేదన్నారు. ప్రభుత్వం కూలీలకు రూ.600 రోజుకి ఇవ్వాలని రెండు వందల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.శివకుమార్, ఏం.అంజమ్మ సాయిబాబు, గంధం మణెమ్మ, పోచమ్మ కేశవులు, కురుమయ్య, అలివేల, విశ్వనాథం, కృష్ణమ్మ భారతమ్మ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అడవి జంతువుల వేటగాళ్లకు జరిమానా..



వెల్దండ : మండల పరిధిలోని డబ్బా తండా సమీపంలో అడవి జంతువుల వేటకు పాల్పడిన రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కాశ గూడెంకు చెందిన పలువురు వ్యక్తులకు మంగళవారం రూ.66వేల జరిమానా విధించారు. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బ తండ పరిధిలో అడవి జంతువుల వేటకు పాల్పడుతున్నట్లు పక్క సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు శనివారం సాయంత్రం దాడులు నిర్వహించడంతో మాడుగుల మండలం కాచిగూడకు చెందిన పలువురు వేటగాళ్లు తమ ద్విచక్ర వాహనాలు, వలలు అక్కడే వదిలేసి పరారీ అయ్యారు. దాడులు నిర్వహించిన ఫారెస్ట్ అధికారులు ద్విచక్ర వాహనాలను వలలను స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టి అనంతరం వారికి జరిమానా విధించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

ఊరుకొండ : మండల పరిధిలోని ఊరుకొండపేట-ఊరుకొండ గ్రామాల మధ్య దారిలో గుర్తుతెలియని వ్యక్తి(48) ఆత్మహత్య యత్నం చేసుకున్నట్లు స్థానిక పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మంగళవారం ఊరుకొండ గ్రామ శివారులో ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసులు ప్రాథమిక చికిత్స అనంతరం 108 సిబ్బందికి సమాచారం అందించడంతో దగ్గరలో ఉన్న కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బీసీ గురుకులాలలో సమస్యలను పరిష్కరించాలి

- బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్

నవతెలంగాణ - కల్వకుర్తి



కల్వకుర్తి నియోజకవర్గంలోని బీసీ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీసీ గురుకులాల కార్యదర్శి సైదులును బీసీ సప్లై సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తలకొండపల్లి, ఆమనగల్లు బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీ గురుకులాల సొసైటీ తరపున నియోజకవర్గంలో బీఎస్సీ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో గురుకులాల కార్యదర్శి సైదులు సానుకూలంగా స్పందించినట్లు రాజేందర్ తెలిపారు. ఆయనను కలిసిన వారిలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు చంద్రమౌళి ఉన్నారు.

మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాకు సంబంధించి పార్లమెంట్ ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందిని సంబంధించి మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసీ వీడియో సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి సంబంధించి మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేటతోపాటు జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఊర్కోండ మండల, శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 909 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 20శాతం అదనంగా 4552, మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు.

అందులో 1138 మంది పీవోలు, 1138 మంది ఏపీవోలు, 2276 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. ప్రతి టీమ్లో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు.

రిజర్వ్ టీమ్ లకు శిక్షణ ఇచ్చి, హోమ్ ఓటింగ్‌కు ఉపయోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఈడీఎం నరేష్, ఎన్ఐసీ సిబ్బంది అర్షద్, శివ, మధు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులు పోలీసులకు భయపడొద్దు

- ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్
- తప్పు చేసిన వారు మాత్రమే చట్టానికి భయపడాలి
- మహిళలకు నిరంతరం అండగా షీ టీం

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో షీ టీంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో పలు సూచనలు చేశారు. పోలీసులకు భయపడాల్సిన పని లేదనీ తప్పు చేసిన వారు మాత్రమే పోలీసులకు చట్టానికి భయపడతారన్నారు. కావున విద్యార్థులు మంచి భవిష్యత్తు నిర్మించుకునే విధంగా సమాజంలో ఇటు అధ్యాపకులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పలు ఉదాహరణలతో వివరించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని దానికి అందరూ సమానమేనని తెలిపారు, ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా బారినపడి యువత తప్పుదోవ పడుతుందని దయచేసి ఏది మంచో ఏది చెడో తెలుసుకోవాలని సూచించారు, అదేవిధంగా నేటి యువతరమే రేపటి భవిష్యత్తును అందంగా తీర్చగలుగుతుందని తదనుగుణంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు కొరకు పాటుపడాలని తెలిపారు. మహిళలను వేధించడం పెద్ద నేరమని అలాంటి పొరపాట్లు చేయకూడదని యువతకు హెచ్చరించారు. మహిళలు అనవసర పరిచయాలను పొందరాదని అనవసర ఫోన్ కాల్స్‌కి స్పందించవద్దని తెలియని వారితో పరిచయం ఏర్పరచుకోవద్దని సూచించారు. టెక్నాలజీ పెరిగే కొద్దీ మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, అందుకు



అనుగుణంగా మహిళలు తెలివిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. మహిళలు చిన్నారులు ఎలాంటి వేధింపులకు గురైన 8712657676 లేదా 100 నెంబర్‌కి కాల్ చేయాలని తక్షణమే మూడో కంటికి తెలియకుండానే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయలక్ష్మి, వెంకటయ్య, ఉమాదేవి, వనిత, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పరిశీలన



నవ తెలంగాణ- కందనూలు

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నుండి జిల్లాకు వచ్చి కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఎన్నికల సామాగ్రి, శిక్షణ కరదీపికలను ఎన్నికల నోడల్ అధికారులు గోపాల్ నాయక్, కార్తీక్ కుమార్‌లు మంగళవారం పరిశీలిం చారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి అమలుపరిచే విధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి పోలింగ్ కేంద్రం పీఓ వరకు అమలుపరచాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సువిధ అనుమతులు, నామినేషన్లు, యంసిసి, ఎంసీఎంసీ, ఇతర అంశాల వారీగా కరదీపికలను వారు పరిశీలించారు. ఓటరు అవగాహన, ఓటర్ మ్యాప్ ప్రదీపికలను మండలాలకు చేరవేత తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల సందర్భం గా పాటించాల్సిన అన్ని నిబంధనలను పాటిస్తూ జిల్లా కలెక్టర్, కొత్తగా ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి గోపాల్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ యూసుఫ్, కలెక్టరేట్ సిబ్బంది నజీర్ బాలరాజ్ పాల్గొన్నారు.



'చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి'

నవతెలంగాణ- కల్వకుర్తి

విద్యార్థులు విద్యార్థి దశనుంచే చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా యువజన అధికారి కోటా నాయక్ అన్నారు. కల్వకుర్తి మండలంలోని తర్నికల్ జిల్లా పరిషత్ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం, స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జరిగిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి స్వామి వివేకానంద సేవ బృందం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. స్వామి వివేకానందుని జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో సేవా బృందం తాలూకా అధ్యక్షులు శివకుమార్, పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు చెన్నకేశవులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ-కందనూలు

వరి పంట కొనుగోలు నిమిత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సీఎంఆర్ లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాసంగి ధాన్యం కొనుగోలు, సీఎంఆర్ డెలివరీ, తాగునీటి ఎద్దడి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లాస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్ల, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకా లంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలన్నారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా కార్యచరణ చేపట్టాలని, సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.



జిల్లాలోని రూరల్ ఏరియాల్లో, అర్బన్ ఏరియాల్లో, హబిటేషన్స్‌లో ఎక్కడా తాగునీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలన్నారు. లీకేజ్ వంటి సమస్యలు తలెత్తకుండా పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టాలని, కొత్త పైప్‌లైన్ కనెక్షన్లు ఇవ్వటం, వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలన్నారు. వేసవిలో నీటి సమస్య రాకుండా నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామస్థా యిలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వ హించి అత్యవసరమైన మరమ్మత్తులు ఏమైన ఉన్నాయా అని పరిశీలించాలన్నారు. జిల్లాలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం అమ్ముకోవడం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 10వ తేదీ లోపు రబీ(యాసంగి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని మౌళిక సదుపాయాలతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్లు, రైతులకు చలువ నీడ ఏర్పాట్లు, తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ల జాబితా సమర్పించాలని, ఏ లారీ ఏ మిల్లుకు కేటాయిస్తున్నమో ముందే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండాలని సూచించారు. ఎఫ్‌సీఐ, పౌర సరఫరాల శాఖకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యం వేగవంతంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాపై వివరిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు ఏమున్నాయో ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత తాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, తాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో తాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలన్నారు. టెల్ ఎండ్ వరకు సమానంగా నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన బోర్‌వెల్, మోటార్ పంప్‌లు మరమ్మతులు చేయించి ఏదైనా సమస్య వల్ల మిషన్ భగీరథ ద్వారా నీరు రాకున్నా ప్రత్యామ్నాయ మార్గంలో మంచినీటి సరఫరా అయ్యే విధంగా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్, మార్కెట్ అధికారి బాలమణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



యూపీహెచ్‌సీ తనిఖీ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని (అశోక్ నగర్)లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యూపీహెచ్‌సీని ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిరాం, క్వాలిటీ మేనేజర్ జె.గౌతమ్ రెడ్డిలు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రిజిస్టర్లను పరిశీ లించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత ఉందని డాక్టర్ నరసింహారావు సగరి తనిఖీకి వచ్చిన అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందుల విషయం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని సూచించారు. యూపీ హెచ్ సీలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నరసింహ రావు సగరిని వైద్య సిబ్బందిని అభినందించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



క్రిష్టా : మండల కేంద్రంలోని క్రీరలింగేశ్వర ప్రైవేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టు కున్నారు. విద్యార్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీకాంతచారి మాట్లా డుతూ విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ పాత్రను పోషించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్, విజయలక్ష్మి, కళావతి, రాజేశ్వరి, స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే చర్యలు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాధించడం కోసం క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల కఠిన చర్యలు తప్పవని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో దృష్టంతా ఎన్నికలవైపు ఉంటుందని అనుకోవద్దని, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని , అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. చాలామంది యువకులు సులువుగా డబ్బులు సంపాదించాలని బెట్టింగ్‌కు పాల్పడి ఆర్థికంగా అప్పులపాలై ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందని,అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని అన్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరమని , వినోదం కోసం ఆడే ఆటను వినోదంగానే చూడాలన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కళాబృందం పోలీసులు



కృష్ణ : మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాబృందం పోలీసులు మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం తదితర వాటికి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడంతో అనారోగ్యాల బారిన పడుతారని, ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలు నాశనమ వుతాయని అన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాల నిర్మూలనపై గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో దొంగతనాలకు చెక్‌పెట్టవచ్చని, అలాగే గ్రామాలలో అసాంఘీక కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు కానిస్టేబుల్స్‌సురేందర్ గౌడ్, శేఖర్, రుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

ఊట్కూర్ : మండలంలోని పెద్దజట్రం గ్రామంలో ఈ నెల 31 నుంచి వచ్చేనెల ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే బీరప్ప, ఎల్లమ్మ దేవి బండారు ఉత్సవాల్లో పాల్గొనాలని కురువ సంఘం సభ్యులు మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆ సంఘం సభ్యులు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేటటౌన్ : జహిరోద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రహమాన్, ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాల్ని మంగళవారం నారాయణపేట జిల్లా పౌర సంబంధాలు, సమాచార అధికారి రషీద్ అహ్మద్ విడుదల చేశారు. జర్నలిస్టులు 2023 జనవరి నుంచి 2024 ఫిబ్రవరి 29 వరకు ప్రచురితమైన మానవీయ కోణం వార్తలకు సంబంధించి మూడు కథనాలను జత చేసి దరఖాస్తు చేసుకోవాలనీ సూచించారు. ఉత్తమ కథనాలను ఎంపిక చేసి ప్రథమ బహుమతి కింద రూ. లక్ష రూపాయలు, రెండవ బహుమతి రూ.50వేలు, తృతీయ బహుమతి రూ. 25 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

షార్ట్‌సర్క్యూట్‌తో జేసీబీ దగ్ధం

మాగనూర్ : షార్ట్‌సర్క్యూట్‌తో జేసీబీ దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వర్క్యూర్ గ్రామానికి చెందిన ఉప్పరి జనార్ధన్ జేసీబీ వర్క్యూర్ గ్రామం నుంచి అదే మండలానికి చెందిన మంది పల్లి గ్రామానికి పైప్‌లైన్ పనులు చేపట్టడానికి వెళ్లేటప్పుడు మందిపల్లి గ్రామం సమీపంలో మంగళవారం ఉదయం జేసీబీలో వైర్ కిట్టు షార్ట్ సర్క్యూట్ తో జేసీబీలోనే మంటలు చెలరేగి మొత్తం కాలిపోయింది. వర్క్ గ్రామానికి చెందిన జేసీబీ యజమాని ఉప్పరి జనార్ధన్ పనుల నిమిత్తం సమీప మంది పల్లి గ్రామానికి వెళ్తుండగా ఉన్నట్టుండి వాహనంలో మంటలు చెలరే గాయని తెలిపారు. స్థానిక రైతులు ట్రాక్టర్ డ్రిప్పు సిస్టంతో నీటిని చల్లి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ అంతలోనే జేసీబీ మొత్తం కాలిపోయింది.



ఉపాధి హామీ పనుల పరిశీలన



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని రాకొండ, పల్లె గడ్డ గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు. మండలంలోని రాకొండ గ్రామంలో ఫీడర్ ఛానెల్ పనులను చూసి, అక్కడ పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీ వేతనం డబ్బులు వచ్చాయా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఏమైనా ఉందా? అని మిషన్ భగీరథ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్ని బోర్లు ఉన్నాయి ? ప్రస్తుతం ఎన్ని పని చేస్తున్నాయని ఆరా తీ శారు. తాగునీటి క్లోరినేషన్ జరుగుతుందా ? ఎన్ని రోజు లకు ఒకసారి క్లోరినేషన్ చేస్తున్నారని అడిగారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను పరిశీ లించారు. అనంతరం పల్లెగడ్డ గ్రామంలోనూ ఉపాధి పనులతో పాటు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీప ంలోని 60 కే ఎల్ సామర్థ్యం గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. వాటర్ ట్యాంక్‌ను ఎన్నిరోజు లకు శు భ్రం చేస్తున్నారు? ఎంత బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నా రని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య తలెత్త కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఇన్‌చార్జి ఎంపీడీఓ పావని, మిషన్ భగీరథ గ్రిడ్, ఏంట్రా ఏ.ఈ. లు ఉదయ్, అభిలాష్, పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ. వెంకటేష్, తంతంతంతంతంతపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపా రుగ్మతల నివారణపై శిక్షణ



నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణ శివారులో గల సింగారం చౌరస్తా దగ్గర గల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నివారణ శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎం హెచ్ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి హాజరై మాట్లాడుతూ జిల్లాస్థాయి ఎం ఎల్ హెచ్ పీ , సూపర్‌వైజర్, స్టాఫ్‌కు జాతీయ అయోడిన్ లోపా రుగ్మతల నివారణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అయోడిన్ లోపంతో పిల్లలలో 6 నుండి 12 సంవత్సరంలోపు పిల్లలకు కలిగే రుగ్మతలు, ఎదుగుదల లేకపోవడం, బుద్ధిమాంద్యం, ఐ క్యూ శక్తి లోపించడం, బ్రెయిన్ డెవలప్మెంట్ లేకపోవడం వంటివి ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా అయోడిన్ లోపం వలన గో ఇటర్ వ్యాధికి గురి కావడం శరీరంలో మార్పులు వచ్చి అనేక ఇబ్బందులకు గురవుతారన్నారు. 6 నుంచి 12 సంవత్సరంల పిల్లలను బడి పిల్లలను గుర్తించి వారికి తగు చికిత్స చేసి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలో ప్రాణాళిక బద్ధంగా 30 గ్రామాలు ఎంపిక చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 6 నుంచి 12 సంవత్సరం పిల్లలకు స్క్రీనింగ్ చేసి గుర్తించుటకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఉప్పును పరీక్షించడం, విద్యార్థుల మూత్రం శాంపిళ్ల సేకరించి ఏప్రిల్ 2వ తేదీన రిపోర్టు రూపంలో పంపించాలని తెలిపారు. ఐయోడిన్ ముఖ్యంగా చేపలలో పాలలో ఆకుకూరలు, పైన్ ఆపిల్లలో ఎక్కువగా లభ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరాం గుప్తా ప్రోగ్రాం అధికారి, డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి ప్రోగ్రాం అధికారి, పీహెచ్ సి ల మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్ హెచ్ పి సూపర్వైజర్లు, డి ఎం అండ్ హెచ్ ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే చర్యలు తప్పవు : ఏఎస్ఐ శ్రీదేవి



ధన్వాడ : బాలికల పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మా ట్లాడుతూ.. స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లయితే వెంటనే షీ టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినులు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృథా చేసుకోవదని, చదువుపై శ్రద్ధ కనబర్చాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం పోలీసులు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ టోర్నీ ప్రారంభం

మాగనూర్ : మాగనూరు మండలం నేరడగం గ్రామంలో సిద్ధలింగేశ్వర పశ్చి మాద్రి సంస్థాన విరక్త మఠం మహా తపస్సులైన శ్రీ సిద్ధలింగేశ్వర మహాస్వాముల వారి జాతర మహోత్సవం సందర్భంగా శ్రీ పంచమ సిద్ధలింగా మహాస్వముల వారు మంగళవారం రిబ్బెన కట్ చేసి కబడ్డీ టోర్న మెంట్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం, గురువారం సాయంత్రం సిద్ధలింగేశ్వర స్వామీ వారి మహార థోత్సవం సాయంత్రం 7:00 గంటలకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉద యం 10 గంటలకు శ్రీ సిద్ధలింగేశ్వర తొట్టెల కార్యక్ర మం, పల్లకీసేవ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మహారథోత్సవం సంద ర్భంగా సంగెపురాళ్ల ఎత్తు బల ప్రదర్శన కార్యక్రమం, తల్లిపాలు విషమైనది అనే సామాజిక నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. మాగనూరు మండల ంలోని అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సిద్ధ లింగేశ్వర మఠంలోని జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ పంచ మ సిద్ధలింగ మహాస్వాముల వారు కోరారు. ఈ కార్యక్ర మంలో నేరడగం మాజీ సర్పంచ్ సి అశోక్ గౌడ్, ఆర్.విద్యాసాగర్, చంద్ర శేఖర్ రెడ్డి, పూజారి ఆనంద్, చెన్న బసవయ్య స్వామి, కబడ్డీ నిర్వాహకులు పవన్, శరత్, నూరుద్దీన్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే..
చట్టపరమైన చర్యలు తప్పవు : ఎస్ఐ

- 39.36 లీటర్ల మద్యం పట్టివేత

ఊట్కూర్ : ఎవరైనా బెల్ట్ షాపులలో మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన.. అక్రమంగా సరఫరా చేసిన అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా నిల్వ ఉంచిన 39.36 లీటర్ల మద్యం పట్టుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రంగం రవి చిన్నపోర్ల గ్రామానికి చెందిన వ్యక్తి కిరాణం షాప్ లో 39.36 లీటర్ల లిక్కర్ వాటి విలువ రూ.20.091/- రూపాయల విలువ గల మద్యం కిరాణా దుకాణంలో నిల్వ ఉంచిన విషయం పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి మద్యం పట్టుకుని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా తన కిరణం దుకాణంలో మద్యం నిల్వ ఉంచిన రంగం రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్టు షాపులలో మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన, విక్రయించిన, సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

వేసవి దుక్కులతో.. ఎన్నో ప్రయోజనాలు

క్రిష్టా : నేల గుల్లబారి నీటి నిల్వ శాతం పెరుగుతుంది. భూమి లోపల ఉండే వివిధ రకాల పురుగుల గుడ్లు, ప్యూపాలు చనిపోతాయి.కలుపును నివారించవచ్చు.

ప్రయోజనాలు..

ప్రాథమికంగా వేసవి దుక్కుల వలన తొలకరిలో పడే వర్షపు నీరు నేలలోకి బాగా ఇంకి భూగర్భ నీటి మట్టం పెరుగుతుంది. దీంతో పాటు నేలలో తేమ నిల్వ శాతం వృద్ధి చెందుతుంది. నీరు బాగా ఇంకడంతో నేల గుల్లబారి విత్తనం నాటేందుకు అనుకూలంగా మారుతుంది. తద్వారా మొలక శాతం పెరుగుతుంది. ముందు పంట మొదళ్లు, చెత్త ఆకులు, నేలలో కలిసి సేంద్రియ పదార్థంగా మారి నేల సారం పెరుగుతుంది. సాగు ఆరంభంలో చేసే కొన్ని పనులు దిగుబడిపై ప్రభావం చూపుతాయి. అటువంటి వాటిలో వేసవి దుక్కులు ప్రధానమని మండల ఏవో సుదర్శన్ గౌడ్ సూచించారు.

పోషకాల పెంపు..

నేలలోపలి గట్టి పొరలను పగులగొట్టడంతో మొక్కల వేరు వ్యవస్థ లోపలికి చొచ్చుకుని వస్తాయని. వేరు వ్యవస్థ నేలలోకి బాగా విస్తరించడంతో మొక్కల ఎదుగుదలకు కావాల్సినంత తేమ పోషకాలు సమకూరుతాయి. దీంతో నాణ్యమైన దిగుబడి వస్తుంది. పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవుల చర్యలను కూడా అభివృద్ధి పరిచేందుకు ఈ వేసవి దుక్కులు దోహదం చేస్తాయి.



కలుపు నివారణ..

లోతు దుక్కులతో పొలంలో ఉండే మొండి జాతి కలుపు మొక్కలైన గరిక, తుంగ ఇతర దుంపలతో సహా పెకిలించవచ్చు. దీంతో అవి ఎండిపోయి కలుపు సమస్య తగ్గుతుంది.

పురుగుల నిర్మూలన...

తొలకరి వర్షాలు పడిన వెంటనే భూమిని లోతుగా దున్ని కింది నేలను పైకి వచ్చేట్లు చేయడంతో నిద్రావస్థలో ఉన్న వివిధ పురుగుల గుడ్లు, ప్యూపాలు సూర్యరశ్మి తాకిడికి చనిపోతాయి. వేసవి దుక్కులతో వరి పైరును ఆశించే కాండం తొలుచు పురుగు మొక్కజొన్నలో వచ్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు.

తెగుళ్ల నివారణ..

భూమిలో ఉండి సాగుకాలంలో పైరును ఆశించే వివిధ రకాల శిలీంద్రాలు వేసవిలో చేపట్టే లోతు దుక్కులతో ఎండ తాకిడికి చనిపోతాయి. తర్వాత పంట కాలంలో ఈ తెగుళ్ల తీవ్రత తగ్గుతుంది. ఉదాహరణకు వివిధ పంటల్లో వచ్చే తెగుళ్లను వేసవి దుక్కులతో తగ్గించవచ్చని ఏవో తెలిపారు.



జీతం ఇక్కడ.. విధులు అక్కడ..?

- ఏళ్ల తరబడి డిప్యూటేషన్‌పై డాక్టర్ • ఏళ్ల తరబడి డాక్టర్ కుర్చీ ఖాళీ

ఊట్కూర్ : మండలంలోని చిన్నపోర్ల గ్రామ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో జీతం తీసుకొని.. హైదరా బాద్ లోని ఎర్రగడ్డ దగ్గర ఆయుర్వేద కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ వైద్యాధికారి. ఇదంతా ఎక్కడ జరుగుతుందో అను కుంటే పొరపాటే..? మండలంలోని చిన్న పో ర్ల గ్రామ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలోనే. వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ దాదాపు గత నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడ జీతం తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ డిప్యూటే షన్‌పై పనిచేస్తున్నారని గ్రామస్తులు పేర్కొం టున్నారు. వైద్యశాలలో ఒక డాక్టర్ ఒక ఫార్మర్ లిస్ట్ ఒక స్వీపర్ ఉండాల్సి ఉండగా .. దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి డాక్టర్ లేకుం డానే ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కొనసాగు తుండడం కొసమెరుపు. ఇక్కడున్న స్వీపర్, ఫార్మసిస్ట్‌గాని ఆసుపత్రికి వచ్చిన రోగులకు చికిత్స మందులు ఇచ్చే పరిస్థితి దాపురించింది. గత దా దాపు మూడు నెలల క్రితం మక్తల్ మండలంలోని కర్ని హాస్పిటల్ నుంచి ఇక్కడ డిప్యూటేషన్‌పై డాక్టర్ వచ్చి దాదాపు నాలుగు నెలల పాటు పనిచేసే వెళ్లిపోయినట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది.. డాక్టర్ లేకుండానే ఫార్మసిస్ట్, స్వీపర్ తో వైద్యశాల కొనసాగు తుందని స్థానికులు పేర్కొనడం గమనార్హం. వైద్యశాలలో దా దాపు 30 రకాల మందులు అందుబాటులో ఉన్నా యని సిబ్బంది చెబుతున్నారు. రోజుకు 12 నుంచి 15 మంది దాకా వైద్యశాలకు వచ్చి మందులు తీసుకుపో తున్నారని ఫార్మసిస్ట్ పేర్కొన్నారు. డాక్టర్ ఉన్నప్పుడు పేషంట్ల పరిస్థితి ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం తగ్గిపోయిందని గ్రామస్తులలో ప్రశ్న వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో డాక్టర్ ఉండేటట్లు చూడాలని గ్రామస్తులు, రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.





కళావేదిక జాతీయ కార్యదర్శిగా అరుణ్‌కుమార్



కందనూలు : జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్‌ను ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి గా ఈ సంవత్సరం పాటు కొనసాగేలా సంస్థ ఛైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ నియామకం పత్రం ఆన్‌లైన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, ఈశ్వరీ భూషణం, డాక్టర్ పార్థసారథి, లలిత చిట్టే, నూక సంపత్‌లకు అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఏనుముల తిరుపతిరెడ్డికి సన్మానం



వెల్దండ : మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ స్వగృహంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్ కుమార్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా మొదటి దశ.. ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

త్వరలో జరగబోవు సాధారణ లోకసభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే పీఓ, ఏపీఓ, ఓపీఓల కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. మంగళవారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు..కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నియోజక వర్గాల సిబ్బంది కేటాయింపునకు ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజకవర్గాలు గద్వాల , ఆలంపూర్ నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని మొదటి దశ ర్యాండ్ మైజషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. ప్రక్రియ పూర్తి చేసిన వివరాలను స్క్రీన్ ద్వారా చూయించారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ తదుపరి ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా ఏప్రిల్ 15,16 తేదీలలో పీఓ, ఏపీఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్ , సీ.పీ.ఓ లక్ష్మణ్ , ఈ డీఎం శివ పాల్గొన్నారు.

ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

జోగులాంబ గద్వాల : యాసంగి 2023-24 వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. జోగు లాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం కలెక్టర్ బీ. ఎం. సంతోష్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ఎం. వెంక టేశ్వర్లు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరె న్స్‌లో పాల్గొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు, సీఎంఆర్ డెలివరీ, తాగునీటి ఎద్దడి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సీ. ఎస్. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ మొదటి వారంలో అన్ని మండలాల్లో ధాన్యం కొను గోలు కేంద్రాలను పంట కోతలకు అనుగుణంగా ప్రారంభించాలని అన్నారు. ఎక్కడ ప్రజాప్రతి నిధులు జోక్యం చేసుకోకుండా చూడాలని, అధికారులు ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌళిక వసతులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఏర్పాటు చేయాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా - రైస్ భారత ఆహార సంస్థకు సకాలంలో డెలివరీ చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సర ఫరాల అధికారిని రేవతి, డీ ఆర్ డీ ఓ నర్సింగరావు, డీపీఓ శంకర్ సింగ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ ప్రసాద్‌రావు, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలకు.. కనీస సౌకర్యాలు కల్పించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని 13 మండలాలలోని 255 గ్రామపంచా యతీలలో గ్రామీణ ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించలేదని వెంటనే ప్రతి గ్రామపంచాయతీలో పనులను ప్రారంభించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . కొన్ని గ్రామాలలో గత రెండు సంవత్స రాల నుంచి కూడా పెండింగ్ బిల్లులు రాలేదని అన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు టెంటు, నీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో కూలీలు వడదెబ్బకు గురై తీవ్ర అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కూలీలు తాము సంపాధించిన మొత్తాన్ని ఆసుపత్రులకే ఖర్చు చేస్తున్నారని అన్నారు, గ్రామీణ ఉపాధి హామీలో పని చేసే ప్రతికూలికి కొలతలతో సంబంధం లేకుండా కనీస కూలి రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను బేరిజు వేసుకొని చూసు కుంటే కనీస వేతనం రూ. 600 లు ఉంటేనే వారి అవస రాలు తీరుతాయన్నారు. అదే సందర్భంలో పని ప్రదేశా లలో ప్రభుత్వమే పరికరాలు అందించాల్సి ఉండగా పరిక రాలను సైతం కూలీలే సొంతంగా తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తెచ్చుకున్న పరికరాలకు ప్రభుత్వం అదనంగా డబ్బులు అందజేయాల్సి ఉన్న ఇవ్వడం లేదని అన్నారు ఉపాధి హామీ పనుల సందర్భంగా అదనంగా బత్యాన్ని ఇవ్వాల్సి ఉండగ ఇవ్వవలసిన బత్యాన్ని సైతం పెండింగ్లో పెడుతు న్నారని అన్నారు ఉపాధి హామీకి అరకొర నిధులు కేటాయించి కూలీలతో మాత్రం నిరంతరం పనులు చేయి స్తూ వారికి కూలీలు ఇవ్వకుండా వేధించడం సరైనది కాదన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక కూలీలు ఉపాధికి వెళు తున్నారని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా వారికి పరికరాలు అందించ కుండా ఏ విధంగా ఉపాధి హామీ పథకం విజయ వంతం అవుతుందని ప్రశ్నించారు. పనులు కల్పించాల్సిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో కూలీలు పనులు అడిగిన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీలో పని చేసే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి పథకంలో పని దినాల సంఖ్యను వంద నుంచి 200 రోజులకు పెంచాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ, ఉప్పేరు నరసింహ, సవారన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ చేపట్టి .. నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

- ఎంపీ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగాఉండాలి
- జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘాతో గస్తీ నిర్వహించాలి
- నెలవారీ నేర సమీక్షలో ఎస్పీ



జోగులాంబ గద్వాల : నమోదైన ప్రతి కేసుల్లో ఎస్ఓపీ ప్రకారం పకడ్బందీగా విచారణ చేపట్టాలని, అందుకు అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి చార్జ్‌షీట్ ఫైల్ చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నేర సమీక్ష లో ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అదికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యాక్సిడెంట్ కేసులలో గుర్తించబడని డెడ్ బాడి లకు పోలీస్ అదికారులు ఏలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి అట్టి వాటిని త్వరగా గుర్తించేందుకు పక్కా పోలీస్ స్టేషన్ లలో మిస్సింగ్ కేసుల వివరాలు తెలుసుకోవడం , వెబ్ సైట్ లో పోటోలు అప్లోడ్ చేయడం తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. యాక్సిడెంట్స్ కు సంబందించి ఫొటోగ్రఫి తీసుకోవడం, సీడీఎఫ్ డిటేల్ మ్యాప్ చేయలని సూచించారు. ప్రాపర్టీ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మధ్యం, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరి హద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో కాంటాక్ట్‌లో ఉంటూ అక్రమ రవాణాకు సంబంధించిన సమచారం షేర్ చేసుకోవాలని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలన్నారు. ఎన్నికల సందర్భంగా మద్యం , నగదు అక్రమ రవాణ జరగకుండా ప్రత్యేక గస్తీ నిర్వహించి నిఘా ఉంచాలని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్స్ లేకుండా చూడాలని అన్నారు. గ్రేవ్ కేసులలో బెయిల్ పై వచ్చిన నిందితులు ప్రస్తుత ఎక్కడెక్కడ ఉన్నారు ఏమీ చేస్తున్నారు అనే విషయాలను గమనిస్తూ ఉండాలని, వారి పై షీట్స్ ఓపెన్ చేయలని ఆదేశించారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జాతీయ రహదారి నుండి గ్రామాలకు వెళ్లే అప్రోచ్ రోడ్ల దగ్గర గ్రామస్తులతో మాట్లాడే లైటింగ్స్ ఏర్పాటు చేయించాలని, అలాగే హై వే అథారిటీ వారితో మాట్లాడి అప్రోచ్ రోడ్డు డివైడర్ పై లైటింగ్ ఏర్పాటు చేయించాలని సూచించారు. గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించి %జజ% కెమెరాల ప్రాముఖ్యతను తెలిపి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేటట్లు ప్రోత్సహించాలని ఆదేశించారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలన్నారు.సైబర్ నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాలను సాంకేతికతను ఉపయోగించి సైబర్ వారియర్స్ సపోర్ట్ తిసుకొని సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును ఫుట్ ఆన్ హెూల్డ్ లో ఉంచి కోర్టు లో కేసు ఫైల్ చేయలని, అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయాలని, నిందితులకు పీటీ వారెంట్ ఎగ్జిక్యూట్ చేయలని సూచించారు. పోలీస్ స్టేషన్‌ల వారీగా నియమించిన సైబర్ వారియర్స్ సైబర్ నేరం జరిగిన నట్లు బాధితులు పోర్టల్ లో ఫిర్యాదు చేసిన వెంటనే నిందితుల ఖాతాలను గుర్తించడం ,సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి వారి అకౌంట్ ఫ్రీజింగ్ చేయడం వంటివీ అప్డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. నమోదైన కేసులలో విచారణ పారదర్శకంగా చేపట్టి ఫైల్ చేయలని, కోర్టు ట్రయల్స్ సమయంలో సాక్షులను బ్రీఫ్ చేయడం, అవసరమైన సాక్ష్యాధారాలను సమర్పించడం ద్వారా నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె.గుణ శేఖర్ , డీ.ఎస్పీ కె.సత్యనారాయణ , ఎస్బీ ఇన్స్పెక్టర్ జములప్ప , గద్వాల్, ఆలంపూర్ , శాంతి నగర్ సీ ఐ లు భీష్మ కుమార్, రవి బాబు, కే.ఎస్. రత్నం, సైబర్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజు, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్ రెడ్డి, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు , డీసీ ఆర్బి, ఐటీ, విభాగాల ఎస్ఐలు పాల్గొన్నారు.

కూలి డబ్బులు చెల్లించాలి : కూలీలు

- డబ్బులందక పస్తూలు
- పూర్తిస్థాయిలో పనులు కల్పించాలి

ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు ఏడు వారాలు పాటు కూలి డబ్బులు చెల్లించలేదని కూలీలు వాపోతున్నారు. ఎండాకాలంలో రైతులకు పనులు లేక ప్రభుత్వం కల్పించే పనులకు వస్తే సకాలంలో చేతికి సొమ్ము రాకపోవడంతో కుటుంబం గడపడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్క ఆడని పేద కుటుంబాల్లోని కూలీలకు ఉపాధి పథకం కింద చేసిన పనులకు వెంటనే డబ్బులు విడుదల చేయాలని కోరారు. మండలంలోని 16 గ్రామపంచాయతీలో పంచాయతీలోని పనులు నడుస్తున్న కూలీలకు సొమ్ము రాకపోవడంతో పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వసతులు లేకుండా పనులు చేస్తున్నాం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉపాధి కూలీలకు వసతులు లేకున్నా మండుటెండల్లో పనులు చేస్తున్నారు. ఎండాకాలంలో వడ దెబ్బలకు అస్వస్థకు గురై కూలీలు అనారోగ్యాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోవడంలేదని కూలీలు వాపోయారు. గతంలో టెంట్లు ఇచ్చిన ఇప్పుడు ఉపయోగపడక పోవడంతో మండుటెండల్లో పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు టార్గెట్లు ఇవ్వడంతో గిట్టుబాటు కూలి కోసం అధికారులు చెప్పినంతవరకు పనిచేసి వస్తున్నట్లు కూలీలు తెలిపారు. పనులు దగ్గర ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి. సదుపాయం లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్హులకు జాబ్ కార్డులు ఇవ్వాలి..

ఉపాధి కూలీలకు కొత్తగా పెళ్లైన యువతీ, యువకులకు జాబ్ కార్డు ఇవ్వడం లేదని, ఇప్పటికైనా అర్హులైన కూలీలకు జాబ్‌కార్డులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. మండలంలోని జాబ్ కార్డులు ఉన్న అందరు పనిచేయకపోవడంతో జాబ్ కార్డులో నిరుప యోగంగా మారాయి. ఉపాధి కూలీల సంఖ్య తగ్గడంతో పనులు సంఖ్య పెంచేందుకు కూలీలను పెంచాల్సిన బాధ్యత ఉన్న డబ్బులు పడకపో వడంతో కూలీలు పనులకు వెళ్లని పరిస్థితి ఏర్పడింది. మండలంలో దా దాపు 1200 మంది కూలీలు పనులు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిం చారు. జాబ్ కార్డులు దాదాపు 3000 ఉన్నట్లు 50 శాతం మంది కూడా కూలీలు పనులకు రాకపోవడంతో పనులు మందకోడిగా సాగుతున్నాయి.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యం..

ఉపాధి పనుల్లో పరిశీలించడానికి అధికారుల పర్యవేక్షణ కరువైంది. గ్రామపంచాయతీ పరిధిలో నర్సీల పెంపకం. ఫార్మేషన్ జరగక మొక్కలు ఎండిపోతున్నాయి. ఉపాధి పనుల్లో కూలీలు పనులు చేస్తున్న సకాలంలో మస్టరు హాజరు నమోదు తదితర వంటివి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా కొనసాగుతుంది. కూలీలకు గిట్టుబాటు కూలి కోసం టార్గెట్ ఏర్పాటు చేసి కూలీలు ఇబ్బందులు చేసే పరిస్థితి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఉపాధి పనుల ప్రదేశాలకు చేరుకొని ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి, జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డిలు అండగా నిలబడి ఆర్థిక చేయూతను అందిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగొని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పపహాడ్‌కు చెందిన కానుగుల జంగమ్మ (50), మురుగని లక్ష్మమ్మ(56)లు అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డిలు బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున మొత్తం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సేవదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, నాయకులు మల్లేష్, చంద్రయ్య, బుచ్చయ్య సుందర్ రెడ్డి, లక్ష్మయ్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణయ్య, నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ మల్లేష్, కొమ్మగోని రాఘవేందర్ గౌడ్, నెల్లికుదురు మల్లేష్, కొమ్మగోని రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జెట్టి హరికృష్ణ, కానుగుల ఆంజనేయులు, కానుగుల మల్లేష్, కానుగుల శ్రీధర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



హుండీ ఆదాయం రూ.7.94 లక్షలు



ఊరుకొండ : మండలంలోని ఊరుకొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో గత నెలలో జరిగిన బ్రహ్మోత్సవాల అనంతరం ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి అధ్యక్షతన హుండీ లెక్కింపు నిర్వహించారు. మంగళవారం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శిరసనగండ సీతారామచంద్రస్వామి దేవాలయం మల్లెల రఘు అధ్యక్షతన స్వామివారి హుండీ లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 7 లక్షల 94 వేల 344 రూపాయలు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, నిర్వాహకులు, హుండీ లెక్కించిన సిబ్బంది తదితరులు ఉన్నారు.

హుండీ లెక్కింపు పై ఆరోపణలు..

శ్రీ పద్మతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన హుండీ లెక్కింపు పై పలు విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. దేవాలయ కార్య నిర్వహణ అధికారి హుండీ లెక్కింపు పై ఏలాంటి సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా లోలోపల హుండీ లెక్కించడం ఏమిటని మండల ప్రజలు, స్వామి వారి భక్తులు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. హుండీ లెక్కింపు సమాచారం పరిసర గ్రామాల ప్రజలకు, భక్తులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఆంజనేయస్వామి అందరివాడు అనే విషయాన్ని ఆలయ నిర్వాహకులు మర్చిపోయరా.. లేక గుట్టుగా హుండీ లెక్కింపు వెనక ఉన్న ఆంతర్యమేమిటో అంతు చిక్కడం లేదని స్వామి వారి భక్తులు, ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇకముందు ఇలా జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. స్వామివారి ఆదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గట్టు : మండలకేంద్రంలో మఠం బూదెప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహం చేరుకుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు గట్టు మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

